RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 221 | సంపుటి 4 | బుధవారం | 29-04-2026 | పేజీలు 4 | వెల 3/-



## ప్రపంచ నగరాలతో పోటీపడేలా

# 'భారత్ ఫ్యూచర్ సిటీ'

- జూన్ 2 కల్లా కార్యాలయం సిద్ధం కావాలి.. పెట్టుబడుల ఒప్పందాలన్నీ అక్కడి నుంచే : సీఎం రేవంత్ రెడ్డి
- భూములిచ్చిన రైతుల బిడ్డలకు 'స్కిల్ వర్సిటీ'లో శిక్షణ.. ఉద్యోగ బాధ్యత మాదే
- ప్రజలు కోరుకుంటేనే గ్రామ విలీనం.. గ్రామసభల తీర్మానాలే ప్రాతిపదిక
- గోల్కొండ, హైదరాబాద్, సైబరాబాద్ తర్వాత.. విశ్వనగరంగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'
- అభివృద్ధిలో సర్పంచ్ లు, కార్పొరేటర్లు భాగస్వాములు కావాలి
- అధికారులకు సీఎం ఆదేశాలు."


2

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో మరో మెట్టు ఎక్కించేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవనానికి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ నాలుగో నగరం (ఫోర్త్ సిటీ) భవిష్యత్ తరాలకు తెలంగాణ ఇచ్చే అద్భుత కానుక అని అభివర్ణించారు.""భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారి బిడ్డలకు స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భూ బదిలీ ప్రక్రియ చట్టబద్ధంగా పూర్తయిందని, రైతులు ఎలాంటి అభద్రతా భావానికి లోనుకావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు."

## నేడే టెన్త్ ఫలితాలు

- మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి..
- ఎస్ సీఈఆర్ టీ కార్యాలయంలో విడుదల చేయనున్న ప్రముఖులు
- ఈసారి గ్రేడ్లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు..
- విద్యార్థులకు స్పష్టతనిచ్చేలా అధికారుల నిర్ణయం
- వారంలోనే మూల్యాంకనం పూర్తి..
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ముందస్తుగానే గ్రీన్ సిగ్నల్
- వెబ్ సైట్లతో పాటు వాట్సాప్ లోనూ ఫలితాలు..

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ప్రభుత్వం బుధవారం (ఏప్రిల్ 29) విడుదల చేయనుంది. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని ఎస్ సీఈఆర్ టీ కార్యాలయంలోని గోదావరి ఆడిటోరియంలో ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు.




## నిప్పుల కొలిమిలా తెలంగాణ

- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..
- దూసుకొస్తున్న క్యూములోనింబస్ మేఘాలు..
- రాగల నాలుగు రోజుల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలకు అవకాశం
- వర్షాల వల్ల పెరగనున్న తేమ శాతం, ఉక్కపోత
- కాంక్రీటైజేషన్ ప్రభావంతో రాత్రిపూట తప్పని రీ-రేడియేషన్.. వేడి నుంచి తప్పని ఉపశమనం





## ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

- రేవంత్ తీరు హిట్లర్ ను మించిపోయింది
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు."
- కంది కేంద్ర కారాగారంలో మన్నె క్రిశాంక్, కార్యకర్తలతో హరీశ్ రావు భేటీ..
- ప్రభుత్వ అరాచకాలపై గళమెత్తడం నేరమా అంటూ చేస్తున్నారని ఆగ్రహం
- అక్రమ కేసులకు భయపడేది లేదు.. కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా

2

## దొంగ ఓట్లను గుర్తించండి

- "కాంగ్రెస్, బీజేపీల 'డబుల్' గేమ్ సాగనివ్వద్దు..
- "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా చూడాలి
- హైదరాబాద్ నేతలతో సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టీకరణ
- 'స్టేట్ కాజ్ సంస్థకు కేటీఆర్ రూ.17 లక్షల విరాళం..
- విద్యార్థుల సామాజిక సేవపై ప్రశంసల జల్లు
- ఓటర్ల సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బీఆర్ఎస్ నేత బి. వినోద్ కుమార్ విన్నపం



04

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

వరంగల్, బుధవారం, 29-04-2026



# ప్రపంచ నగరాలతో పోటీపడేలా
# 'భారత్ ఫ్యూచర్ సిటీ'

- జూన్ 2 కల్లా కార్యాలయం సిద్ధం కావాలి.. పెట్టుబడుల ఒప్పందాలన్నీ అక్కడి నుంచే : సీఎం రేవంత్ రెడ్డి
- భూములిచ్చిన రైతుల బిడ్డలకు 'స్కిల్ వర్సిటీ'లో శిక్షణ.. ఉద్యోగ బాధ్యత మాదే
- ప్రజలు కోరుకుంటేనే గ్రామ విలీనం.. గ్రామసభల తీర్మానాలే ప్రాతిపదిక
- గోల్కొండ, హైదరాబాద్, సైబరాబాద్ తర్వాత.. విశ్వనగరంగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'
- అభివృద్ధిలో సర్పంచ్ లు, కార్పొరేటర్లు భాగస్వాములు కావాలి - అధికారులకు సీఎం ఆదేశాలు."

హైదరాబాద్ (ప్రభాత గమనం):

ప్రపంచంలోని ఆదర్శ నగరాలకు దీటుగా, భవిష్యత్ తరాలకు అద్భుత కానుకగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మహానగర అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు.

### జూన్ 2 కల్లా కార్యాలయం సిద్ధం కావాలి

హైదరాబాద్‌కు నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందని సీఎం పేర్కొన్నారు. ఈ నగరానికి వచ్చే పెట్టుబడుల ఒప్పందాలన్నీ ఇక్కడి నుంచే జరిగేలా చర్యలు తీసుకోవాలని, జూన్ 2వ తేదీలోగా ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. గతంలో సైబరాబాద్, హైటెక్ సిటీలను నిర్మిస్తున్నప్పుడు విమర్శించిన వారు నేడు ఆ అభివృద్ధిని చూస్తున్నారని గుర్తుచేశారు.

### రైతులకు భరోసా.. పిల్లలకు నైపుణ్య శిక్షణ

అభివృద్ధి కోసం భూములిచ్చిన రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. భూమి బదిలీ ప్రక్రియ ఇప్పటికే చట్టపరంగా పూర్తయిందని, రైతులు అభద్రతా భావానికి గురికావద్దని కోరారు. భూములిచ్చిన బాధితుల పిల్లలకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇప్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### గ్రామసభల ద్వారా తీర్మానాలు

కొన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ఫ్యూచర్ సిటీలో కలవాలని కోరుతున్నారని, అలాంటి గ్రామాల్లో సభలు నిర్వహించి తీర్మానాలను కలెక్టర్లకు పంపాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కుతుబ్ షాహీలు, నిజాంల కాలం నుండి నేటి సైబరాబాద్ వరకు నగరం ఎలా విస్తరించిందో వివరిస్తూ.. అదే స్ఫూర్తితో భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

### చారిత్రక నగరాల వరుసలో 'ఫోర్త్ సిటీ'

నగర పరిణామ క్రమాన్ని వివరిస్తూ.. గోల్కొండ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించిన స్ఫూర్తితోనే ఈ 'నాలుగో నగరాన్ని' నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి వచ్చే విదేశీ పెట్టుబడులు, ఒప్పందాలన్నీ నేరుగా అక్కడి నుంచే జరిగేలా జూన్ 2 నాటికి అత్యాధునిక కార్యాలయాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 160 కిలోమీటర్ల ట్రిపుల్ ఆర్ తో కలిపి ఈ నగరాన్ని అనుసంధానిస్తామని, గ్లోబల్ సమిట్ ద్వారా ప్రపంచ దేశాలకు ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై నమ్మకం కలిగిందని సీఎం వివరించారు. "నాడు హైటెక్ సిటీని నిర్మించినప్పుడు అవహేళన చేసిన వారు ఈరోజు దాని ఫలితాలను చూస్తున్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ రేపటి తరం సంపదగా మారుతుంది" అని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

- రేవంత్ తీరు హిట్లర్ ను మించిపోయింది
- "క్రిశాంక్ ను జైల్లో పెట్టి సీఎం వికృతానందం పొందుతున్నారు
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు."
- కంది కేంద్ర కారాగారంలో మన్నె క్రిశాంక్, కార్యకర్తలతో హరీశ్ రావు భేటీ..
- ప్రభుత్వ అరాచకాలపై గళమెత్తడం నేరమా? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం
- అక్రమ కేసులకు భయపడేది లేదు.. కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా

కంది, ఏప్రిల్ 28, ప్రభాత గమనం:

కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తారా అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టి. హరీశ్‌రావు నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర్ఖత్వం హిట్లర్ పాలనను మించిపోయిందని ఆయన మండిపడ్డారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కందిలోని సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు కార్యకర్తలను హరీశ్‌రావు పరామర్శించారు. ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావులతో కలిసి జైలుకు వెళ్లిన ఆయన, బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం జైలు ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. క్రిశాంక్‌ను జైల్లో పెట్టించి ముఖ్యమంత్రి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టినందుకే కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం సాధ్యం కాదని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడబోవని స్పష్టం చేశారు. అక్రమంగా జైలు పాలైన కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హరీశ్‌రావు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.



# మహిళా రిజర్వేషన్ల కోసం శాయశక్తులా ప్రయత్నిస్తా

- ప్రధాని నరేంద్ర మోడీ
- ప్రతిపక్షాల నీచ రాజకీయాల వల్లే అమలు ఆగిపోయిందని ఆగ్రహం
- రెండు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ
- వారణాసి-పుణె, అయోధ్య-ముంబయి మార్గాల్లో అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

ప్రభాత గమనం, న్యూఢిల్లీ :

మహిళా రిజర్వేషన్ల బిల్లుపై కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. మహిళలకు రిజర్వేషన్ కల్పించే హక్కు అమలు చేసేందుకు తాను సర్వశక్తులూ ఒడ్డుతానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని, అందువల్లే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని తెలిపారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని అన్నారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని ప్రధాని మోదీ అన్నారు. అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని వ్యాఖ్యానించారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.



# నిప్పుల కొలిమిలా తెలంగాణ

- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..
- దూసుకొస్తున్న క్యుములోనింబస్ మేఘాలు..
- రాగల నాలుగు రోజుల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలకు అవకాశం
- వర్షాల వల్ల పెరగనున్న తేమ శాతం, ఉక్కపోత
- కాంక్రిటైజేషన్ ప్రభావంతో రాత్రిపూట తప్పని రీ-రేడియేషన్.. వేడి నుంచి తప్పని ఉపశమనం

హైదరాబాద్ (ప్రభాత గమనం):

రాష్ట్రవ్యాప్తంగా భానుడు ఉగ్రరూపం దాల్చాడు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు ఎండ వేడికి విలవిలలాడుతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనజీవనం స్తంభించిపోయింది. రాబోయే నాలుగైదు రోజుల్లో ద్రోణి, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### ఉత్తర జిల్లాలకు రెడ్ అలర్ట్

గత రెండు రోజులుగా ఆదిలాబాద్ ప్రాంతంలో 45.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. దీంతో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని అధికారులు హెచ్చరించారు. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేయగా, మిగిలిన ఉత్తర తెలంగాణ జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' ప్రకటించారు.

### వర్ష సూచన ఉన్నా తగ్గని ఉక్కపోత

ఉత్తర తెలంగాణపై ఉపరితల ఆవర్తనం, రాయలసీమ నుండి తమిళనాడు మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో తేమ గాలులు ప్రవేశిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. దీనివల్ల రాగల నాలుగు రోజుల్లో అక్కడక్కడా 2 నుంచి 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ వర్షాల వల్ల ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం లేదని, పైగా తేమ శాతం పెరిగి ఉక్కపోత మరింత తీవ్రమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

### నగరాల్లో రీ-రేడియేషన్ ప్రభావం

హైదరాబాద్ వంటి నగరాల్లో కాంక్రిట్ కట్టడాల వల్ల రాత్రి సమయాల్లో వేడి బయటకు రావడం (రీ–రేడియేషన్) వల్ల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నాయని అధికారులు పేర్కొన్నారు. నిన్న ఓఆర్ఆర్ (ORR) పరిసరాల్లో స్నోఫాల్ తరహాలో వడగళ్లు కురిసినట్లు ప్రాథమిక సమాచారం ఉందని, దీన్ని వెరిఫై చేయాల్సి ఉందని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# నేడే టెన్త్ ఫలితాల విడుదల

- మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి..
- ఎస్ సీఈఆర్ టీ కార్యాలయంలో విడుదల చేయనున్న ప్రముఖులు
- ఈసారి గ్రేడ్లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు..
- విద్యార్థులకు స్పష్టతనిచ్చేలా అధికారుల నిర్ణయం
- వారంలోనే మూల్యాంకనం పూర్తి..
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ముందస్తుగానే గ్రీన్ సిగ్నల్
- వెబ్ సైట్లతో పాటు వాట్సాప్ లోనూ ఫలితాలు..

హైదరాబాద్ (ప్రభాత గమనం):

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ప్రభుత్వం బుధవారం (ఏప్రిల్ 29) విడుదల చేయనుంది. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ కార్యాలయంలోని గోదావరి ఆడిటోరియంలో ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు.

### అధికారికంగా విడుదల చేయనున్న ప్రముఖులు


ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు సంయుక్తంగా ఈ ఫలితాలను విడుదల చేస్తారని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు పీవీ శ్రీహరి తెలిపారు. ఈసారి ఫలితాల్లో గ్రేడ్లతో పాటు సబ్జెక్టుల వారీగా వచ్చిన మార్కులను కూడా విద్యార్థులకు అందించనున్నారు.

### రికార్డు సమయంలో మూల్యాంకనం

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏప్రిల్ 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడంతో, అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఫలితాలను సిద్ధం చేశారు. వాస్తవానికి మే మొదటి వారంలో ఫలితాలు విడుదలవుతాయని అంతా భావించినప్పటికీ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### ఫలితాలు ఇలా చూసుకోండి..

మధ్యాహ్నం 2 గంటల నుంచి విద్యార్థులు కింద పేర్కొన్న వెబ్‌సైట్ల ద్వారా తమ రిజల్ట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. results.bsetelangana.org, results.bse.telangana.gov.in, విద్యార్థులు తమ మొబైల్ నుంచే ఫలితాలు పొందే వెసులుబాటు కల్పించారు. మీ సేవ సర్వీసుల వాట్సాప్ నంబర్ 80969 580 96కు 'Hi' అని మెసేజ్ పంపి కూడా ఫలితాలను తెలుసుకోవచ్చు.




# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు.. కలెక్టర్ల పర్యవేక్షణలో వారంతపు సమీక్షలు."
- బేస్ మెంట్ పూర్తి కాగానే రూ.లక్ష చెల్లింపు.. ఆగిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదేశం."
- మండల స్థాయిలోనే సాదాబైనామాల పరిష్కారం..
- శిథిలావస్థలోని తహసీల్దార్ కార్యాలయాల స్థానంలో కొత్త భవనాలు.. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు కొత్త హంగులు."
- సిటీల్లో జీ ప్లస్ వన్ (G+1) పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్లు.. నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి."

హైదరాబాద్ (ప్రభాత గమనం):


రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే, ఇప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హత ఉంటే ప్రభుత్వం వెంటనే ఇళ్లు మంజూరు చేస్తుందని గుడ్ న్యూస్ చెప్పారు.

### కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు

ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా, వేగంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్లకు మరిన్ని అధికారాలు అప్పగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి వారం జిల్లా హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించాలని, ఉమ్మడి జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని, లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా స్థానిక ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. బేస్‌మెంట్ పూర్తయిన వారికి విడుదల చేయాల్సిన ఒక లక్ష రూపాయల బిల్లులను సాంకేతిక కారణాలతో ఆపకుండా వెంటనే చెల్లించాలని అధికారులకు సూచించారు.

### సాదాబైనామాలపై కీలక నిర్ణయం

భూ వివాదాల పరిష్కారానికి సంబంధించి మంత్రి మరో కీలక ప్రకటన చేశారు. సాదాబైనామాల దరఖాస్తులను వేగంగా పరిష్కరించే అధికారాన్ని ఆర్డీవోలకే అప్పగించామన్నారు. కొనుగోలుదారుడి డిక్లరేషన్ ఉంటే సరిపోతుందని, భూ సర్వే ద్వారానే సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖల మధ్య ఉన్న సరిహద్దు సమస్యలను ఉమ్మడి సర్వేల ద్వారా పరిష్కరించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.



### తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త హంగులు

రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన తహసీల్దార్ కార్యాలయాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రతీ జిల్లా కేంద్రంలో అత్యాధునిక వసతులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తామని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను జీ ప్లస్ వన్ (G+1) పద్ధతిలో నిర్మించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# డ్రగ్స్ కు బానిసలు కావొద్దు

- సీపీ సన్ ప్రీత్ సింగ్




**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా కాపాడుకోవడం సమాజం మొత్తం బాధ్యత అని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న కమిషనర్, కేసుల త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు. మూగజీవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ణీత సమయాలకు షాపులు మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని, నియమాలు పాటించని యజమానులపై కేసులు నమోదు చేసి డీసీపీ ఎదుట బైండోవర్ చేయాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ కొరతపై తప్పుడు ప్రచారం వల్ల పెట్రోల్ బంకుల వద్ద పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా విద్యా సంస్థలు, గ్రామాలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యాసంస్థల 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు. ఇక మత్తు పదార్థాల నియంత్రణ, పోక్సో కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని నగదు బహుమతులు, ప్రశంస పత్రాలతో సత్కరించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దారా కవిత, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీలు రవి, బాలస్వామి, సురేష్‌కుమార్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్

- కాంగ్రెస్ కు రాజీనామా చేసిన యూత్ స్టేట్ సెక్రటరీ పూజిత
- మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రభాత గమనం):**

కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ స్టేట్ సెక్రటరీ పూజిత ఆ పార్టీకి రాజీనామా చేసి, మంగళవారం తెలంగాణ రాజ్యాధికార పార్లో చేరారు. టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పూజితకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి, బీసీ రాజ్యాధికార సాధన లక్ష్యాలతో పనిచేస్తున్న టీఆర్పీ సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని తెలిపారు. ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. టీఆర్పీ అధినేత తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..పూజిత వంటి యువ నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యువత టీఆర్పీ వైపు ఆకర్షితులవుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పార్టీ నాయకులు ఆమె చేరికను స్వాగతిస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొని, సంస్థ బలోపేతానికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న సీఐ

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల సమీపంలో ఉన్న పాన్ షాప్స్, కిరాణం షాప్స్ నందు విద్యార్థులకు సిగరెట్ లు అమ్ముతున్నారని సమాచారం మేరకు అన్ని పాఠశాలల వద్ద మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వేసి సిగరెట్ లు మరియు ఇతర టోబాకో ఉత్పత్తులు అమ్ముతున్న సుమారు 16 మందిని గుర్తించి వారిపైన కాట్ప (సిగరెట్స్ టోబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ మరియు మైనర్ పిల్లలకు వీటిని అమ్మడం వలన జూవెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని పాఠశాలల సమీపంను మొత్తాన్ని టోభాకో రహిత ప్రాంతంగా చేయడం జరిగింది. ఇది గుర్తించిన తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ముఖ్య విభాగం అయినా ఈగల్ టీమ్ చీఫ్ డీజీపీ సందీప్ శాండిల్య పుల్యాల కిషన్ సేవలను గుర్తించి వారికి నగదు పురస్కారం మరియు ప్రశంసా పత్రం వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత సూచనలతో ఏసీపీ కాజిపేట్ పింగళి ప్రశాంత్ రెడ్డి మార్గ దర్శకత్వంలో ఎటువంటి హానికర పదార్థాలను పిల్లలకు దూరంగా ఉంచాలనే సంకల్పంతో ఒక గొప్ప కార్యక్రమం ద్వారా పాఠశాలల వద్ద హానికరమైన వాటికి పిల్లలను అందకుండా చేయడం కోసం సిగరెట్ ఇతర టోభాకో పదార్థాల మీద ఉక్కు పాదం మోపడం జరిగింది. భవిష్యత్ లో కూడ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని మడికొండ ఇన్స్పెక్టర్ పుల్లెల కిషన్ తెలిపారు

## గిరిజనుల అభ్యున్నతికి పోలీస్ శాఖ తోడ్పాటు

- గిరి దర్శక్ ములుగు పర్యాటక ప్రాంతాల్లో 10 మంది యువత గైడ్ లుగా నియామకం
- లొంగిపోయిన మావోయిస్ట్స్ లకు సైతం జీవనోపాధి
- ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రత్యేక చొరవ
- ఆదివాసీలకు అండగా జిల్లా ఎస్పీ



**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

ములుగు జిల్లాలో మారుమూల ఆదివాసి యువత మరియు లొంగిపోయిన మావోయిస్టులకు జీవనోపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ కృషితో ములుగు జిల్లాకు చెందిన 10 మందిని ఎన్నుకొని వారిని టూరిస్ట్ గైడ్ గా గిరి దర్శక్ అనే మహత్తరా కార్యక్రమంలో భాగస్వాములను చేసారు. కాగా ఈ రోజు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నందు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకెన్ సమక్షంలో విరికి నియామక పత్రాలను అంద జేయడం జరిగినది. గిరిధర్ దర్శక్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ వీరు ములుగు జిల్లాలో గల పర్యాటక ప్రాంతాలైన రామప్ప దేవాలయం లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, మేడారం వంటి పర్యాటక ప్రాంతాలు మరియు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన దేవాలయాల ప్రాముఖ్యతను సందర్శకులకు తెలియజేస్తారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

- దళారులను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 28:(ప్రభాత గమనం) :**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం పరిధిలోని ఉప్పరపల్లి, దన్నసరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, దానికి అదనంగా బోనస్ కూడా అందిస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.రైతు భరోసా నిధులతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.రైతులు ఆత్రుతతో దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వర్ రావు,దస్రు నాయక్, బండారు వెంకన్న, నీలం దుర్గేష్,మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ డైరెక్టర్లు చింతకుంట యాదగిరి, ఎండి. అయూబ్ ఖాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ప్యాక్స్ సీఈవో మల్లారెడ్డి, ఏవో వెంకన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## భరోసా ఎస్ఐ దీపిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశానుసారంగా గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ, మహబూబాబాద్ మరియు పీజేఆర్ కోచింగ్ అకాడమీ లో ప్రజా పాలనా– ప్రగతి ప్రణాళిక లో బాగంగా భరోసా ఎస్సై దీపిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రకరకాల పద్ధతుల్లో మాయమాటలు చెప్పి అమ్మాయిలను, మహిళలను మోసాలు చేస్తున్న నేటి కాలంలో నేరాల అదుపులో ప్రజలు కీలకపాత్ర పోషించాలని, , జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని ఎస్సై దీపిక పేర్కొన్నారు.లింగ వివక్షత చూపించకుండా పిల్లల పెంపకం వుండాలని, బాల్య వివాహం ల నిర్మూలన గురించి, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా మరియు మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు వారికీ సమాచారమివ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు.భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, పోక్సో చట్టం గురించి ప్రజలకు వివరించారు



## రేవంత్ సర్కార్‌పై ఏఐఎస్ఎఫ్ ధ్వజం

- కేసముద్రం పోలీస్ స్టేషన్ లో చొప్పరి శరత్

**కేసముద్రం ఏప్రిల్ 28: (ప్రభాత గమనం):**

పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ (భారత విద్యార్థి ఫెడరేషన్) చేపట్టిన 'ముఖ్యమంత్రి నివాసం ముట్టడి' ఉద్రిక్తతకు దారితీసింది. ఈ క్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టును విద్యార్థి లోకం తీవ్రంగా ఖండిస్తోంది."ప్రజా పాలన" అందిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు. విద్యార్థి నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వానికి ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు.అరెస్టు చేసిన విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలిపారు. ఫీజులు చెల్లించలేక చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. "హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థి నాయకులను జైలుకు పంపడం రేవంత్ ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

## గార్ల బస్టాండ్‌లో 'ప్రైవేట్' రాజ్యం

- బస్సుల కోసం కాదు..పార్కింగ్ కోసమే అన్నట్లుగా మారిన వైనం



**గార్ల, ఏప్రిల్ 28 (ప్రభాత గమనం) :**

ప్రభుత్వ బస్టాండ్ అంటే ప్రయాణికులకు రక్షణగా, బస్సులు ఆగేందుకు ఉండాలి. కానీ గార్ల బస్టాండ్ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఈ బస్టాండ్ ప్రైవేట్ వాహనాలకు అడ్డాగా మారిపోయింది. ప్లాట్‌ఫాంల వద్ద బస్సులు ఆగాల్సిన చోట ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు తిష్ట వేయడంతో సామాన్య ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. బస్టాండ్ లోపల వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ లేకపోవడంతో ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది.బస్సులు ప్లాట్‌ఫాంకు దూరంగా ఆగుతుండటంతో, ప్రయాణికులు అడ్డంగా ఉన్న ప్రైవేట్ వాహనాల మధ్య నుంచి దూరి బస్సు ఎక్కాల్సి వస్తోంది.ముఖ్యంగా స్కూలుకు వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు ఈ వాహనాల మధ్యలో నడవలేక, బస్సు ఎక్కే క్రమంలో కిందపడిపోయే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తూ ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపి ఉంచుతున్నా, అడిగే వారు లేకపోవడంతో వాహనదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి.బస్టాండ్ లోపల ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. కనీసం బస్సులు ఆగే ప్రదేశంలో 'నో పార్కింగ్' బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు."బస్టాండ్ ఆవరణలోకి అనవసరమైన ప్రైవేట్ వాహనాలను అనుమతించకూడదు. తక్షణమే నో పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రయాణికుల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించాలి." ప్రజా రవాణా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మరి ఇప్పటికైనా గార్ల బస్టాండ్ సమస్యపై అధికారులు దృష్టి సారిస్తారో లేదో వేచి చూడాలి.



## కేసముద్రంలో మార్మోగిన హిందూ చైతన్యం

- 'హిందూ సమ్మేళనం' గోడ పత్రికల ఆవిష్కరణ

**కేసముద్రం, ఏప్రిల్ 28 (ప్రభాత గమనం):**

కేసముద్రం గడ్డపై త్వరలో జరగనున్న భారీ "హిందూ సమ్మేళనం" విజయవంతానికి సన్నాహాలు ముమ్మరమయ్యాయి. హిందూ ధర్మ రక్షణే పరమావధిగా నిర్వహించ తలపెట్టిన ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి సంబంధించిన ప్రచార పర్వం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో సమ్మేళనం వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రవణ్ ఆవిష్కరించారు.సమ్మేళన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులతో ప్రచార సామగ్రిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ కార్యక్రమంలో సమ్మేళనం సభ్యులు మాట్లాడారు..హిందూ సమాజాన్ని ఏకం చేయడం మరియు ధర్మ పరిరక్షణపై అవగాహన కల్పించడం,గోడ పత్రికలు, ఫ్లెక్సీలు మరియు కరపత్రాల ద్వారా గ్రామీణ స్థాయిలోకి ఈ సందేశాన్ని తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ప్రతి హిందూ బంధువు ఈ సమ్మేళనాన్ని తమ ఇంట్లోని వేడుకగా భావించి, భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ ఆవిష్కరణ వేడుకలో స్థానిక హిందూ ధర్మ పరిరక్షకులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు,



# గూడూరు సీఐని కలిసిన గంగారం ఎస్సై

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గంగారం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిఐ వినయ్ కుమార్ సూచించారు.




# కేంద్ర గ్రంథాలయంలో భరోసా కేంద్రం అవగాహన సదస్సు

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన భరోసా కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో హనుమకొండలోని కేంద్ర గ్రంథాలయం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్, ఐడియల్ బ్యూటీ అకాడమీలో మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, హక్కులు, చట్టపరమైన రక్షణలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా భరోసా సేవలు, పితృస్వామ్య ధోరణులు, స్త్రీ ద్వేషం, లైంగిక దోపిడీ, బాల్య వివాహాల నివారణ, బాలలపై లైంగిక వేధింపులు వంటి అంశాలపై వివరించారు. అదే విధంగా సైబర్ నేరాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని సైబర్ స్టాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార రక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన ఉపయోగకరమైన వెబ్‌సైట్లు, యాప్‌లు, సహాయ వ్యవస్థలను పరిచయం చేశారు. కార్యక్రమంలో బాలల హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి అత్యవసర సేవల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు, మహిళా ఉద్యోగులు చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సిబ్బంది రేణుక, తేజశ్రీ, నీరజ, రజిత, అనూష, పవిత్ర, రజని పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి కేసముద్రం డిగ్రీ కళాశాల 'జిజ్ఞాస' ప్రాజెక్టు

- 'అంతరిస్తున్న పల్లె గీతాల'పై విద్యార్థుల అన్వేషణకు గుర్తింపు

కేసముద్రం, ఏప్రిల్ 28(ప్రభాత గమనం):

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విద్యా రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "జిజ్ఞాస స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్టు"లో భాగంగా కేసముద్రం విద్యార్థులు రూపొందించిన పరిశోధనాత్మక వ్యాసం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. తెలుగు విభాగ అధ్యాపకులు సోమ ప్రవీణ్ పర్యవేక్షణలో విద్యార్థులు చేసిన ఈ కృషి కళాశాల కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచింది.ఆధునిక పోకడల మధ్య కనుమరుగవుతున్న గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాలనే తపనతో విద్యార్థులు "అంతరిస్తున్న పల్లె గీతాలు – కేసముద్రం ప్రాంత జానపద గేయాలు" అనే అంశాన్ని తమ పరిశోధన కోసం ఎంచుకున్నారు.పల్లె ప్రజల కష్టసుఖాలు, శ్రమజీవుల పాటలు, పండుగలు–పబ్బాల వేళ పాడే జానపద గేయాలను క్షేత్రస్థాయిలో సేకరించారు. ఈ గేయాల వెనుక ఉన్న సామాజిక నేపథ్యాన్ని, అవి సమాజానికి ఇచ్చే సందేశాన్ని శాస్త్రీయంగా విశ్లేషించారు.జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ ప్రాజెక్టు, వచ్చే మే నెలలో హైదరాబాద్లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రదర్శితం కానుంది. ఈ పోటీల్లో కూడా విజయం సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువస్తామని విద్యార్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. "కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంలోని సమస్యలను, సంస్కృతిని అధ్యయనం చేయడం అభినందనీయం. ఇలాంటి వినూత్న ప్రాజెక్టులు విద్యార్థుల్లో పరిశోధనా తృష్ణను పెంచుతాయి." ప్రాజెక్టు గైడ్ సోమ ప్రవీణ్‌తో పాటు, పరిశోధనలో పాలుపంచుకున్న విద్యార్థులను అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రత్యేకంగా అభినందించింది. కేసముద్రం వైభవాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తున్న విద్యార్థులపై స్థానికులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

# భార్యను నరికి చంపిన భర్త

- మీర్ పేట్ పీఎస్ పరిధిలో దారుణం

హైదరాబాద్, ప్రభాత గమనం:

నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర హత్య చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన భార్యను కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. వివరాల్లోకి వెళ్తే: నల్గొండ జిల్లా శివన్నగూడెంకు చెందిన వసంత (52) తన భర్త నర్సింహతో కలిసి మీర్‌పేట్ పరిధిలో నివసిస్తోంది. బుధవారం వీరిద్దరి మధ్య ఘర్షణ తలెత్తడంతో, ఆగ్రహానికి లోనైన నర్సింహ భార్యపై కత్తితో దాడి చేసి ప్రాణాలు తీశాడు. సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ ఏప్రిల్ 28(ప్రభాత గమనం) :

మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మహబూబాబాద్ జిల్లా హెచ్పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్ కంపెనీ ప్రతినిధులు, పెట్రోల్, డీజిల్ డీలర్లతో అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి డీజిల్, పెట్రోల్ కొరతపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీజిల్ ,పెట్రోల్ ,గ్యాస్ ఆయిల్ (ఇంధనాలను) అందించాలని, ప్రస్తుత డిమాండ్ కనుగుణంగా లభ్యతను స్వీకరించి సరఫరా చేయుటలో వేగం పెంచాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే చర్యలు తీసుకుంటామని, అధిక ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిక వాహనాలు హార్వెస్టింగ్, ట్రాక్టర్ తదితర వాటికి ప్రాముఖ్యత కల్పించి ఇంధనాలు అందించాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు కంపెనీ ప్రతినిధులు డీలర్లతో నిత్యం మాట్లాడుతూ సమస్యలు రాకుండా ఉత్పత్తులను అందించాలని ఆదేశించారు. పెట్రోల్ బంకులలో డబ్బాలలో డీజిల్ పెట్రోల్ తీసుకు వెళ్లడం రాదని, అవసరం లేకున్నా అధికంగా వినియోగించరాదని, సూచించారు ప్రభుత్వం అత్యంత వేగంగా డీజిల్ పెట్రోల్ సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. పెట్రోల్ పంపుల వద్ద ఎలాంటి ఆందోళన పరిస్థితులు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పెట్రోల్ పంపు యజమానులకు సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరా శాఖ అధికారి రమేష్, ఆయిల్ కంపెనీ సెల్స్ ప్రతినిధులు ప్రణీత్, సౌమ్యదీప్, హరీష్ రాజ్, పెట్రోల్, డీజిల్, డీలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ డీజీపీగా సీవీ ఆనంద్

- డీజీపీగా సీవీ ఆనంద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న శివధర్ రెడ్డి
- 1991 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన సీవీ ఆనంద్



హైదరాబాద్, ప్రభాత గమనం:

తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండటంతో, ఆయన స్థానంలో ఆనంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. యూపీఎస్సీ పంపిన ముగ్గురు అర్హులైన అధికారుల జాబితా ఆధారంగా ప్రభుత్వం ఈ ఎంపిక చేసింది. 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రాల పేర్లను యూపీఎస్సీ పరిశీలనకు పంపగా.. వీరిలో అత్యంత సీనియర్ అయిన సీవీ ఆనంద్ వైపే ప్రభుత్వం మొగ్గు చూపింది. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయన, ఇప్పుడు రాష్ట్ర హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సీవీ ఆనంద్‌కు పోలీస్ శాఖలో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆయన రెండు దఫాలుగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, కీలకమైన బందోబస్తు నిర్వహణలో ఆయన తనదైన ముద్ర వేశారు. శివధర్‌రెడ్డి పదవీ విరమణ చేసిన వెంటనే, మే 1వ తేదీన సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్‌లో ఆధునిక మార్పుల దిశగా ఆయన నాయకత్వంలో శాఖ అడుగులు వేయనుంది.

# దొంగ ఓట్లను గుర్తించండి

- "కాంగ్రెస్, బీజేపీల 'డబుల్' గేమ్ సాగనివ్వద్దు..
- "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా చూడాలి
- హైదరాబాద్ నేతలతో సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టీకరణ
- "స్ట్రీట్ కాజ్ సంస్థకు కేటీఆర్ రూ.17 లక్షల విరాళం..
- విద్యార్థుల సామాజిక సేవపై ప్రశంసల జ
- ఓటర్ల సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బీఆర్ఎస్ నేత బి. వినోద్ కుమార్ విన్నపం

హైదరాబాద్, ప్రభాత గమనం:




కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అక్రమంగా నమోదు చేయించిన డబుల్ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించి వాటిని జాబితా నుండి తొలగించేలా పార్టీ కార్యకర్తలు చొరవ చూపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ జిల్లా పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై కేటీఆర్ పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా దొంగ ఓట్లు నమోదు కాకుండా క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలి. నగరంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉంది. అనంతరం బంజారాహిల్స్ లో జరిగిన 'స్ట్రీట్ కాజ్' (Street Cause) స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవంలో కేటీఆర్ పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న ఈ సంస్థ సామాజిక సేవలను ఆయన కొనియాడారు. సంస్థ 17 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తన వంతుగా రూ. 17 లక్షల విరాళాన్ని కేటీఆర్ ప్రకటించారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు వినోద్‌కుమార్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు మంగళవారం సీఈఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# ఏపీలో భద్రాచలం!

- స్వీయగణన ప్రక్రియలో సమస్య
- జియోకోడింగ్ చేస్తుంటే.. భద్రాచలం పట్టణం తెలంగాణ సరిహద్దు బయట ఉన్నట్టు సందేశం
- 2, 3 రోజుల్లో పరిష్కరిస్తాం: భద్రాచలం తహసీల్దార్

భద్రాచలం, ఏప్రిల్ 28 (ప్రభాత గమనం):

భద్రాచలం ఎక్కడుంది? తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే కదా!? కానీ కేంద్ర జనగణనలో భాగంగా చేపట్టిన స్వీయగణనలో మాత్రం భద్రాచలం పట్టణం తెలంగాణలో లేదని చూపిస్తోంది. భద్రాచలం పట్టణాన్ని ఎంపిక చేసుకోవాలని చూస్తే.. 'జియోకోడింగ్ తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం చేయబడిందంటూ సందేశం వస్తోంది. జనగణనలో భాగంగా స్వీయగణనకు అవకాశం ఇవ్వడంతో.. భద్రాచలం పట్టణంలోని స్థానికులు ఆన్‌లైన్‌లో నమోదు కోసం ప్రయత్నించారు. జిల్లాను ఎంపిక చేసి.. జియోలొకేషన్‌లో తాము నివసిస్తున్న ప్రాంతాన్ని ఎంపిక చేయాలని చూసినప్పుడు 'సరిహద్దు ప్రాంతం పరిమితం చేయబడింది. జియో కోడింగ్ తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం చేయబడింది' అని సందేశం చూపిస్తోంది. దీనిపై భద్రాచలం తహసీల్దార్ వెంకటేశ్వర్లును సంప్రదించగా.. సమస్యను జనాభా లెక్కల సాంకేతిక బృందానికి నివేదించామని తెలిపారు. సమస్యకు రెండు, మూడు రోజుల్లో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం గూగుల్ మ్యాప్స్ లో భద్రాచలం పట్టణం తెలంగాణలో కాకుండా.. ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్నట్టు చూపిస్తుండటం గమనార్హం.




# విధుల్లో ఉన్న అటవీ అధికారులపై దాడి

నెక్కొండ ఏప్రిల్ 28(ప్రభాత గమనం):

అటవీ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నించిన కొందరు వ్యక్తులు, దానిని అడ్డుకున్న అధికారులపై తిరగబడి సీజ్ చేసిన వాహనాన్ని బలవంతంగా తీసుకెళ్లారు. నెక్కొండ అటవీ విభాగ పరిధిలోని నాగారం గ్రామ శివారులో ఈ ఘటన చోటుచేసుకుంది.కేసముద్రం మండలం భవానీగడ్డ తండాకు చెందిన నూనావత్ లక్ష్మణ్ అనే వ్యక్తి అటవి భూమిలో కంప్రెషర్ ట్రాక్టర్ సహాయంతో బండ రాళ్లను పగులగొట్టి, జెసిబి యంత్రంతో గుంతలు తీస్తూ భూమిని చదును చేస్తున్నట్లు సమాచారం అందడంతో నెక్కొండ అటవీ క్షేత్ర అధికారిణి సోమిరెడ్డి సరిత తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అటవీ చట్టాలకు విరుద్ధంగా పనులు చేస్తున్న వారిని నిలదీసి, అక్కడున్న జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నూనావత్ లక్ష్మణ్, నూనావత్ భిక్షపతి, నూనావత్ పచ్చా, నూనావత్ రాజ్ కుమార్, నూనావత్ బద్రు, వానపాటి రాజు, బాణోత్ నితిన్ అనే వ్యక్తులు అటవీ సిబ్బందిని చుట్టుముట్టి విధులకు ఆటంకం కలిగించారు. అధికారులను దూషిస్తూ, వారిని నెట్టివేసి సీజ్ చేసిన జెసిబిని బలవంతంగా అక్కడి నుండి తీసుకెళ్లారు. ఈ దాడిలో ప్రభుత్వ ఆస్తులకు సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అటవీ అధికారుల ఫిర్యాదు మేరకు నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ శ్రీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మొత్తం 6 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వ్యక్తులు పట్టుబడగా, అందులో 3 మంది మోతాదుకు మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ రాజ శేఖర్ రెడ్డి ఎదుట హాజరుపరచగా, ముగ్గురికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పొందిన వారు తెరల మనోజ్, దరావత్ రమేష్, గడ్డం సంపత్ గా గుర్తించారు. అనంతరం వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ సీఐ పి.వెంకన్న మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పరిమితికి మించి ప్రయాణాలు చేయొద్దు

- కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్

ప్రభాత గమనం. వరంగల్ క్రైమ్ బ్యూరో :

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు లో వాహనాలు తనిఖీ చేస్తుండగా Ts 25 T6822 నెంబర్ గల ఆటోలో 15 మందిని ఎక్కించుకుని ప్రయాణిస్తుండగా వెంటనే ఎస్సై వెంకటేష్ ఆటోను ఆపి ఆటో డ్రైవర్ కు కౌన్సెలింగ్ నిర్వహించి కేసు నమోదు చేసి జరిమానా విధించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ పరిమితికి మించి ఎక్కువ ప్రయాణికులను ఎక్కించుకోరాదు. ఎక్కించుకున్నచో చట్టపరమైన చర్యలు తీసుకుంటానని. హెచ్చరించారు



Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABAD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374